మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. ఆత్మీయత, సోదరభావాన్ని రంజాన్ మాసం పెంపొందిస్తుందన్నారు. అనంతరం సామూహిక నమాజ్‌లు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. మజీద్, కమిటీ అధ్యక్షుడు యాకుబ్ షబోద్దీన్ ఖలీల్, నాయకులు, కార్యకర్తలు న్నారు.

రామన్నపేట : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రామన్నపేటలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖబరస్తాన్ ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు, స్టోర్‌రూం నిర్మాణానికి మరో రూ.5లక్షల ప్రొసీడింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎస్‌ఐ మల్లయ్య, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్ ఎండీ రెహాన్, ఎండీ అక్రం, ఎండీ జమీరొద్దీన్, బషీర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, యువజన సంఘం మండల అధ్యక్షుడు గ్యార సందీప్, చింటూ, సూర్య, ఇమామ్ అబ్దుల్‌సమద్ ముఫ్తి, ముస్లింలు సాధక్, మోహిన్, జమీల్, ఏజాస్, లతీఫ్, అబ్బాస్, వహీద్, గోరేమియా, అన్వర్, అఫ్జల్, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : పట్టణంలోని పద్మశాలి కాలనీలోని మజీద్ ఎ నూర్ మసీదులో కాంగ్రెస్ నాయకుడు పురుగుల నర్సింహ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ.సవీరుద్దీన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక రమేష్, గౌరవ అధ్యక్షుడు మునీరొద్దీన్, అధ్యక్షుడు ఇబ్రహీమ్, కోశాధికారి ఖలీల్, ఉపాధ్యక్షుడు అమీర్, కార్యదర్శి జానిపాషా, ప్రచార కార్యదర్శి షాకీర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : మాసాయిపేటలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



రామన్నపేట : ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



భువనగిరి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి

రంజాన్‌ను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

భువనగిరిటౌన్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని పట్టణ ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ముస్లింలకు శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని, శాంతియుత వాతావరణంలో రంజాన్ జరుపుకోవాలని కోరారు. ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మేనేజర్ డైరెక్టర్ చామల భానుచందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు షేక్ మజర్‌పాషా(బబ్లూ), రిజ్వాన్, ఆసిఫ్, యూనుస్, కరీం, అద్నాన్, ఇఫ్తేకర్, అలంధార్ హుస్సేన్, రహీం, మోత్కుపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని మసీద్‌లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పూలపల్లి సోమిరెడ్డి, రాచకొండ రమేష్, గూడెపు పాండు, గూడెపు నాగరాజు, వల్లంభట్ల రవీందర్‌రావు, గడేల రవి, మల్లేష్, ముస్లింలు యాకు, మస్తాన్, సోయల్ సత్తర్, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.

కానుకల పంపిణీ

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్‌రెడ్డి తన తండ్రి శైలేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామంలోని 65మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమనబోయిన భిక్షపతి, జడిగే భిక్షపతి, జక్కుల శంకరయ్య, మొగిలిపాక రమేష్, భీమనబోయిన నరసింహ, షేక్ సైదులు, షేక్ మౌలానా, ఖాసిం నాయకులు పాల్గొన్నారు.

సోదరభావంతో మెలగాలి

చౌటుప్పల్ : ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, షాదీ ఖానా చైర్మన్ ఎండీ.రహీం, నాయకులు పబ్బు రాజుగౌడ్, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహ్మ, ఆవుల ఏసుదాసు, ఎండీ.ఎజాస్‌పాషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గోదావరి జలాలు అందించి కరువును తరిమికొట్టాలి



ధర్నాలో మాట్లాడుతున్న జహంగీర్

చౌటుప్పల్ : మండలానికి గోదావరి జలాలను అందించి కరువును తరిమికొట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరుబాటలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎలాంటి నీటి వనరులు లేకపోవడంతో మండలంలోని వ్యవసాయ భూములు బీడుగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఎండీ.పాష, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, సుదర్శన్, యాదయ్య, శ్రీశైలం, శ్రీను, మధుకృష్ణ, వెంకటేష్, నంధీశ్వర్, సుశీల, లక్ష్మమ్మ, అలివేలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న శివరాజ్‌గౌడ్

భువనగిరి : మండలంలోని ఆకుతోటబావి తండాలో ఇటీవల అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కేతావత్ రాకేష్‌కు, కాండ్లకుంటలో ఇటీవల మృతి చెందిన గుగులోతు ఉపేందర్ కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ శనివారం ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేతావత్ ఉమ్లానాయక్, లచ్చినాయక్, తిరుపతినాయక్, నరసింహ, రాంచందర్, మంగ్తా, గుండాల సత్యనారాయణ, బిచ్చ, లాలు, బాలు, వెంకటయ్య, రాజు ఉన్నారు.

కూలీలు పనులను సద్వినియోగం చేసుకోవాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ

యాదగిరిగుట్ట రూరల్ : ఉపాధిహామీ కూలీలు వందశాతం పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని చిన్నకందుకూరులో శనివారంఆయన ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలో నీడ, నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, ఫస్ట్ ఎయిడ్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఏపీఓ నారాయణ, టీఏ వెంకట్, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి

ఆలేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం టీజీపీఎస్సీ జాబ్ క్యాలెండర్‌ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటుందని విమర్శించారు.సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, మండల కన్వీనర్ కందుల మధు, బర్ల ప్రశాంత్, యాట ఉపేందర్, రాజు, స్వామి, పోతు ప్రవీణ్, ఆంజనేయులు, భిక్షపతి, రవి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. శివలింగానికి మహారుద్రాభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దిష్టికుంభం, బలిహరణ అనంతరం శివపార్వతుల కల్యాణమూర్తులను ప్రత్యేకరథంపై డప్పుచప్పుళ్లు, భజనలు కోలాటాలతో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, అర్చకుడు పందిళ్ల విద్యాసాగరశర్మ మాజీసర్పంచ్‌లు పున్న నారసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి మాజీఎంపీటీసీలు బాబురావు, మహేందర్‌రెడ్డి, శేఖర్, సింగిల్‌విండో డైరెక్టర్ పాశం రాంరెడ్డి, కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

ఉగాది కవితలు

ప్రతి ఏటా అనాదిగా..
మా మోత్కూరు ఉగాది
జగాన నిలిచెను యుగాదిగా వెరైటీ ఉగాదిగా..
తూర్పు, పడమటి ముత్యాలమ్మలకు
బోనాలు, చీర, సార, ఒడిబియ్యాలు..
మాఊరి పెద్దబడిలో వాహనాలు,
ఎడ్లబండ్ల చక్కర్లు..
యువకుల బైక్ విన్యాసాలు..
చూడ ముచ్చటే మరి.. చుట్టాలు
వచ్చి చూడ..తరతరాల
సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న
పెద్దల తీరు.. యువత జోరు.. చూసి తీరాల్సిందే.



- దబ్బేటి సోంబాబు గౌడ్, మోత్కూర్

నిదురపోయిన వసంతాన్ని
చైత్రం పురివిప్పి నిదురలేపింది
శిశిరంలో మౌనంగా ఉండే
వనాలువసంతం రాగానే నోళ్లు
తెరిచిన మోడులపై
కొత్తగా ఆశల చిగురులు వేస్తాయి
ఎక్కడెక్కడి తుమ్మెదలో ఇక్కడికి చేరి ఝుంకారం
చేస్తాయి. పూలతలపై వాలి తీయని రాగం
ఆలపిస్తాయి ఇది వసంతాగమనం
ఇదే ఆమని గీతం



- బండారు జయశ్రీ, భువనగిరి

ఏ కాలమునైనా ఈ ఉగాది
పాఠాలతో పాటు
గుణ పాఠాలు నేర్పుతూ
నేటికీ మేటియై ఈ ఉగాది
అనుకూల ప్రతికూల
అనుకొని దైనను ఎదురైతే ఓదార్పు ఈ ఉగాది
గెలుపు, ఓటమి ప్రతి మలుపులో మనిషికి
తీపి చేదు రుచులు ఈ ఉగాది
స్వాగతము పలికితి నీకు సంతోషం
విశ్వావసునామ సంవత్సరమా వినుతూ నీకు
మేలు కూర్చగా రావే వెలుగుల వెంట



- మెరుగు మల్లేశం, రహీంఖాన్‌పేట, ఆత్మకూరు(ఎం)

ఆదాయాల ఆశల పరుగుల కన్నా
మన ఆశయాల పంతం మిన్న
వ్యయాల నీరసాల నిర్వేదం కన్నా
మన నిఖార్సైన సంతోషం మిన్న
రాజ పూజ్యాల సంబరాల శక్తి కన్నా
మన సంతృప్తి మిన్న
అవమానాల సంఖ్యా బలగం కన్నా
మన మానసిక బలం మిన్న
పంచాగాలు ఏమి వ్రాసినా
మన పంచేంద్రియాల ప్రజ్ఞల ప్రజ్వలితం మిన్న
షడ్రుచుల జీవన గమనమే ఉగాది
రుచుల సంస్కరణమే.. మనో వ్యాధి..
- శ్రీపాద శివప్రసాద్, కవి, రచయిత, యాదగిరిగుట్ట

ఉగాది వస్తుందంటే నోరు ఊవిల్లు ఊరుతుంది
చెడ్డది పడ్డది తిని నోరు సైలేదు సాతకం లేదు
సప్పగా తిని సొప్పగా బలువైనట్టు నోటికీ
రుచి లేకుండా పోయింది
మళ్ళీ గ షడ్రుచులు నాలుకకు
తలిగితే గాని సయిం పదేమో
కొంచెం కారం, కొంచెం తీపి,
కొంచెం వగరు, కొంచెం పులుపు,
కొంచెం ఉప్పు, కొంచెం చేదు
కల్పి నోట్లో వేస్తే గాని సైకి వచ్చేటట్టు లేదు
ఎంతైనా మన నాటు రుచులు.. తలిగితేగాని
ఆ కిక్కు రాదప్పా.. ఆ రుచే వేరు ఆ లెక్క వేరు..
ఒక్కసారి టెస్టు చేస్తే నా స్వామి రంగా
మళ్ళీ మళ్ళీ తినాలనిపిస్తుంది
మూలకున్న ముసలమ్మా కానుంచి
చిన్న పిల్లలు దాకా లొట్టాలేయాల్సిందే
ఉగాదా మజాకా తెలుగింటి ధమాకా
- బాలు కత్తుల, లింగవారిగూడెం, సంస్థాన్ నారాయణపురం

ప్రశాంతత ఉంటుందనీ..
పరాభవలో గౌరవం చూడొచ్చని
విశ్వసించే పాజిటివ్ థింకర్స్
ఉంటే ఉండొచ్చుగాక
విశ్వావసులో విశ్వం సుఖశాంతి
సమృద్ధులకు కొదవలేదని
ఘంటాపథం గణగణలాడొచ్చుగాక...
ఎటునుంచి ఎటు వడ్డించుకొచ్చినా
ఫలితాల ఫలాలు పొందని
నడింతరగతి నాది.
- అరవింద రాయుడు దేవినేని, కవి, ఉపాధ్యాయుడు, మోత్కూరు

వీనులవిందు చేయగ
కోయిలా సరాగంతో
వలపుల కలగలుపుతో
మావి చిగురు సోయగంతో
పులకరిస్తున్నది నవ వసంత యామిని
కోటి ఆశల పల్లకీలో షడ్రుచుల
సమాహారం నవ జీవన సేవన
పంచాంగ శ్రవణ బృందావనం
నవ యుగాది మన్మథ మధురిమలతో
తెలుగు లోగిళ్ళు దివ్య శోభితమయం
శ్రీవిశ్వావసు విజయాకాంక్షితయయ్యి
అందరికీ మోద ప్రమోదాలనందివ్వాలి



- పాల్వంచ హరికిషన్, రామన్నపేట

తెలుగు సంవత్సరాది
అది మన ఉగాది..!
ఏది బ్రతుకున పునాది
అది నీవు నిర్ణయించుకునేది!
ఉగాది పచ్చడి...
షడ్రుచుల సమ్మేళనం!
ప్రతి రుచి విశిష్టత ప్రగతి జీవన సమ్మోహనం!
నేడు నీఅడుగు తూర్పు వైపు
సత్ఫలితాల సంకేతాల చూపు!



- మరికంటి నరసింహ,సీనియర్ మేనేజర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్

చైత్ర మాస వేప చివురును
మావి పూత లేత వగరును
బెల్లంలో తీపి వనరును
చింతకాయలోని పులుపును
షడ్రుచులు కలిపిన వైనం
జీవితానికిది ఉపమానం పంచాంగ శ్రవణాలు..
పంచెకట్టు తెలుగుతనాలు.. కలబోసిన తెలుగు పండుగ
నక్షత్ర గమనాలు కాలగమన సూత్రాలు
కల నేసిన కమనీయం ఉగాది పర్వదినం
- దండమూడి శ్రీచరణ్, భువనగిరి

'పేకువ కిరణాల్లు వెదజల్లుతూ
ఏతెంచెను 'విశ్వావసు' ఉగాది
లేత చిగురుమావి పూతలతో
నూతన తెలుగు సంవత్సరాది
'ఆశలు' పూయించెను మదిలో
'మార్పు' నకు నాంది ఈ ఉగాది
'సమ సమాజ' స్థాపనే ధ్యేయం
రేపటి భావి భవిష్యత్ తరాలకు
నేటి మన కార్యాచరణయే 'సాక్షి'



- బాసరాజు యాదగిరి, రామన్నపేట

ప్రేమ, ఆప్యాయత , ఇష్టం, కోపం,
తాపం, బాధ, కోరిక అన్ని కలిస్తే ఒక జీవితం..
తీపి, చేదు, వగరు, పులుపు, కారం, కలిస్తే
ఉగాది..
జీవితంలో ఉన్న సత్యాన్ని
సారాంశాన్ని చెప్పే యుగాది..
కొత్త కలలతో... కొత్త ఆశలతో.. కొత్త భావాలతో..
కొత్త ఆలోచనలతో... జీవితంలో మరింత
ముందుకు పోవాలని.. మరింత ఎత్తుకు
ఎదగాలని కోరుకుంటూ.. జీవితంలో
ఆనందోత్సవాలు పూయించేందుకే కొత్తగా
వస్తున్న 'శ్రీ విశ్వావసు నామ సంవత్సరానికి'
ఆహ్వానం పలుకుతూ... ఉగాది శుభాకాంక్షలు
- దబ్బటి శేఖర్, నేలపట్ల, చౌటుప్పల్

కార్మికుల నుంచే కాంగ్రెస్ పతనం

● గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పీఈఎల్ కార్మికుల నుంచే పతనం మొదలైందని డీసీసీబీ మాజీ చైర్మన్, పీఈఎల్ కంపెనీ బీఆర్‌ఎస్‌కేవీ అధ్యక్షుడు గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులో గల పీఈఎల్ పరిశ్రమలో శనివారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కేవీ 30ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సీఐటీయూ మిత్రపక్షాల గెలుపు కోసం, స్వయాన 300మంది కార్మికులకు ఫోన్‌లు చేసి మాకు ఓటేయాలని కోరినప్పటికీ కంపెనీ కార్మికులు బీఆర్‌ఎస్‌కేవీకి అండగా నిలిచారన్నారు. నాలుగు యూనియన్‌లు ఒక్కటైనా, తాము గెలిచి చూపించామన్నారు. బీఆర్‌ఎస్‌కేవీకి హ్యాట్రిక్ విజయమన్నారు. యాజమాన్యంతో మాట్లాడి కార్మికులు మెచ్చే విధంగా వేతన ఒప్పందాన్ని చేస్తామని తెలిపారు. మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా కంపెనీలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కేవీ 209 ఓట్లు, సీఐటీయూ 179, హెచ్‌ఎంఎస్ 01, బీఎంఎస్ 01, ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి, లేబర్ డిప్యూటీ కమిషనర్ బీ.జాసన్ తెలిపారు. కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి, జనరల్ సెక్రటరీలు నాగేందర్‌రెడ్డి, బరిగె నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు రాంచందర్‌రెడ్డి, జలేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, రాము, పాపయ్య, లక్ష్మీనర్సయ్య, రమేష్, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య తదితరులున్నారు.



గెలుపు చిహ్నాన్ని చూపిస్తున్న మహేందర్‌రెడ్డి, చిత్రంలో కార్మికుల ఆనందోత్సాహం

బైక్ షోరూంలో అగ్నిప్రమాదం

మోత్కూరు : ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆకస్మిక మంటలు, విద్యుత్ ఓవర్ లోడ్ కారణంగా మోత్కూరులోని శ్రీ లక్ష్మీ హీరో షోరూంలో ఎలక్ట్రికల్ సామగ్రి, కంప్యూటర్లు దగ్ధమయ్యాయి. అప్రమత్తమైన సిబ్బంది ఫైర్ యంత్రాలతో మంటలను చల్లార్చారు. ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల నష్టం జరిగినట్లు యజమానికి మెట్టు మంగేష్ తెలిపారు. అగ్నిమాపక, ట్రాన్స్‌కో అధికారులు షోరూంను సందర్శించి ప్రమాద కారణాలు తెలుసుకున్నారు.

త్రిశక్తి ఆలయంలో చోరీ

వలిగొండ: స్థానిక త్రిశక్తి ఆలయంలో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు వెండి బంగారంతోపాటు నగదు అపహరించారు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున వలిగొండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని త్రిశక్తి ఆలయంలో శనివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో చొరబడి సుమారుగా కేజీ వెండి, 5 గ్రాముల బంగారంతోపాటు రూ.20 వేల నగదు దొంగించారు. శనివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఆలయ నిర్వాహకులు గుడి తలుపులు తెరచి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ ఘటనపై విచారణ నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

ఆర్భాటం తప్ప అమలులో చిత్తశుద్ధి లేదు

● మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కాంగ్రెస్ ప్రచార ఆర్భాటం తప్ప పథకాల అమలులో చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రైతులందరికీ రైతుభరోసా నగదు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఉపాధి కూలీలకు ఆత్మీయ భరోసా చెల్లించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం రాజీవ్ యువవికాసం పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపారని ఆరోపించారు. ఆయన వెంట నాయకులు నీల దయాకర్, పోచబోయిన మల్లేశం, కమ్మంపాటి శ్రీనివాస్, వేమవరపు సుధీర్ బాబు, సాల్వేరు అశోక్, ఎండీ ఆమేర్, మిర్యాల మల్లేశం, రామిని లక్ష్మన్, ఎండీ ఎజాజ్, ఎడ్ల రాంచంద్రారెడ్డి, ఆవుల సత్తయ్య, మోటె నరేష్, ఎండీ మోసబ్, బాసాని రాజు, లవనం ఉపేందర్, ఎండీ అంజద్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

త్వరలో ధాన్యం కొనుగోళ్లు

మోత్కూరు : మండలంలోని గ్రామాల్లో మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని ఆ సంఘం చైర్మన్ పూలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో సంఘం 57వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాబార్డు నిధుల నుంచి రూ.2 కోట్లతో గోదాం నిర్మాణం చేపట్టడానికి జిల్లా బ్యాంకు అధ్యక్షులను కోరినట్లు తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, పురుగుల మల్లయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి స్వామి, ముత్తయ్య, పద్మారెడ్డి, సుజాత, పద్మ, లక్ష్మయ్య, సీఈఓ కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.జనార్దన్

భూదాన్‌పోచంపల్లి : బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై యువత పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్, ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. శనివారం పట్టణంలో పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ పేరిట చేస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌తో ఉత్తరభారత రాష్ట్రాలలో సీట్లు పెంచుకొని, దక్షిణాది రాష్ట్రాలకు నిధులు కేటాయింపుల్లో అన్యాయం చేయాలని చూస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగుడాల శివ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిద్దేశ్వర్, శ్రీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రవీణ్, నాయకులు పోతగల్ల నర్సింహ, గోరుకంటి ముత్యాలు, బాలకృష్ణ, వెంకటేశ్, ఆకుల కృష్ణ, కుమారస్వామి, శ్రీనివాస్, ఇస్తారి, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రిబ్యునల్‌లో కేసుల విచారణ

చౌటుప్పల్ : పట్టణంలోని వయోవృద్ధుల పోషణ, తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్‌కు అందిన ఫిర్యాదులపై శనివారం ట్రిబ్యునల్ చైర్మన్ శేఖర్‌రెడ్డి విచారణ జరిపారు. ఇరు పక్షాలను పిలిపించి వారి వాదనలు విన్నారు. రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సిలివేరు రామలక్ష్మయ్య పెద్ద కుమారుడు సంజీవ పేరిట ఉన్న 22 గుంటల భూమిని తిరిగి తండ్రి పేరిట బదలాయించాలని, వలిగొండ మండలం వెల్వర్తికి చెందిన కాట తేరాజమ్మ అల్లుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని ఇతరుల పేరిట బదలాయించకుండా చూడాలని తహసీల్దార్లను ఆదేశించారు. పోచంపల్లి మండలం ముక్తాపూర్ కేసుకు సంబంధించి ఇల్లు ఖాళీ చేసి తండ్రికి ఇవ్వాలని కుమారులను ఆదేశించారు. తల్లిదండ్రుల ఆస్తులను అనుభిస్తూ వారి యోగక్షేమాలను విస్మరించడం తగదన్నారు. తమ ఆదేశాలను విస్మరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి, సెక్షన్ అధికారి కవితారెడ్డి పాల్గొన్నారు.



స్టాండ్ సాయంతో ట్రిబ్యునల్ కార్యాలయానికి వచ్చిన వెల్వర్తికి చెందిన తేరాజమ్మ

సామాజిక సేవ అభినందనీయం

బొమ్మలరామారం : పాఠశాలల బలోపేతానికి గ్రేట్ కమిషన్ ఆశీర్ నిర్వాహకుడు ఆశీర్వాదం చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆశీర్ ప్రాంగణంలో ఇంగ్లిష్ మీడియం పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. పాఠశాల కోసం దాతలు ముందుకు రావాలని, పాఠశాలలను బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం యావపూర్ తండాలో జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నార్ముల్ మదర్ డైయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, డీసీసీ జిల్లా అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి 2వవార్డులో చర్చి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను క్రైస్తవులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీసా కృష్ణగౌడ్, బరిగే రామ్‌చందర్, బూడిద మధు, పాస్టర్ తిమ్మతి నతానేయల్, సిరిపాటి భిక్షపతి, సిరిపాటి చంద్రయ్య, మోతె పోశయ్య, తూర్పాటి దశరథ, తూర్పాటి చంద్రయ్య, మోతె కిట్టప్ప, స్వామి, శంకరయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం : పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

సంక్షిప్త సమాచారం

మట్టి తవ్వకాలను అరికట్టాలని వినతి

బీబీనగర్ : మండలంలోని రాయరావుపేటలో గల అసైన్డ్ భూముల్లో అక్రమంగా చేపడుతున్న మట్టి తవ్వకాలను అరికట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా మైనింగ్ ఏడీ కార్యాలయంలోని టెక్నికల్ అసిస్టెంట్ లావణ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వే నంబర్ 30,31లో 24ఎకరాల అసైన్డ్ భూమిలో కొందరు మట్టి తవ్వకాలు జరిపి దందా చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్, అంజనేయులు ఉన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో పాత డీఎస్పీ కార్యాలయం వెనుకభాగంలో పెద్ద మోరీపై కొందరు అక్రమంగా నిర్మించిన స్లాబ్‌ను మున్సిపల్ అధికారులు శనివారం తొలగించారు. వర్షాలు కురిసినప్పుడు నీరు వెళ్లేందుకు డీఎస్పీ కార్యాలయం వెనుకభాగంలో పెద్దమోరీపై స్లాబ్ చేయకుండా వదిలారు. మోరీపై స్లాబ్ వేయడంతో పాటు పూడ్చివేసేందుకు కొందరు ప్రయత్నిస్తుండగా.. స్థానికుల సమాచారంతో అధికారులు తొలగించారు.

ఎల్ఆర్ఎస్ ఫీజు గడువు పొడిగించాలి

ఆలేరురూరల్ : ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు 3నెలల గడువు పొడిగించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో గౌర్లకాపురుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నర్సింహులు, ఎగ్గిడి సిద్దులు, పత్తి వెంకటేష్ ఉన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించాలి

భువనగిరిటౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ఏప్రిల్ 3న ఘనంగా నిర్వహించాలని కురుమ సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో నిర్వహించిన కురుమ సంఘం జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, నాయకులు జాన సత్యనారాయణ, ఎమ్మె లక్ష్మయ్య, బండ పర్వతాలు, భిక్షపతి, శేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి

భువనగిరి : ఉగాది రోజున ప్రతి ఇంటిపై భగవత్ జెండాను ఎగురవేసి నూతన తెలుగు సంవత్సరానికి స్వాగతం పలకాలని భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం అన్నారు. శనివారం పట్టణంలోని కుమ్మరివాడ, సంజీవయ్యనగర్, ఆర్‌బీనగర్, అర్బన్‌కాలనీలో ఆయన జెండాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఆయన వెంట హిందు దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు దేవరకొండ నర్సింహాచారి, పీఎస్ కరుణాకర్, నాగరాజు, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

నిబంధనల ప్రకారం వసూలు చేయాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో తై బజార్ దక్కించుకున్న వారు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వసూళ్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం అన్నారు. శనివారం 2025–26 ఆర్థిక సంవత్సరం తై బజార్ బహిరంగ వేలం పాట నిర్వహించారు. వేలంలో నిలిగొండ శివశంకర్ పాల్గొని రూ.9,00,500లకు తై బజార్ వేలాన్ని దక్కించుకున్నారు. మున్సిపాలిటీకి సుమారు రూ.15లక్షలకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉండేదని కొంత మంది కలిసి ఆదాయం రాకుండా చేశారని పలు విమర్శలు చేస్తున్నారు.

సెలవు రోజుల్లో పన్నులు చెల్లించొచ్చు

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని వివిధ రకాల పన్నులు చెల్లించడానికి సెలవు రోజులైన ఈ నెల 30, 31తేదీల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ శనివారం తెలిపారు. ఆస్తిపన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ల్యాండ్ ఎల్ఆర్ఎస్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రామన్నపేట : మూసీ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు. మూసీ నుంచి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు శనివారం పోలీసులు తుర్కపల్లి శివారులో తనిఖీలు నిర్వహించి మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు, వారి వద్ద ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా పాఠశాల వజ్రోత్సవం

మోత్కూరు : మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాల 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమలో హెచ్ఎం వై.కమలాకర్‌రెడ్డి, మాజీ ఎంఈఓ యాదిరెడ్డి, అరుణ, నర్సయ్య, పాఠశాలలో చదివిన విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.